జ్వాల
# దశ
నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM
సోమవారం
13-07-2026
సంపుటి 1 సంచిక 230
పేజీలు : 04
వెల : 1/-
PRGI No : TGTEL/25/A4195

ARA ENTERTAINMENT

## నూతన కళాకారులకు వేదికగా ఆరా ఎంటర్‌టైన్‌మెంట్

'నర్సింగ్ అన్న' విజయంతో ఔత్సాహికులకు అవకాశాలు.. కంచర్ల సత్యనారాయణ రెడ్డి సేవలకు ప్రశంసలు 4లో



## ప్రజల శాపంతో ఫాంహౌస్‌కే కేసీఆర్

### మంత్రి కోమటిరెడ్డి

**దశ, యాదాద్రి:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ఆలేరు, భువనగిరి ప్రజల పాపం తగిలే కేసీఆర్ కాలు విరిగి ఫాంహౌస్‌కే పరిమితమయ్యారని వ్యాఖ్యానించారు. బస్వాపూర్, గందమల్ల ప్రాజెక్టులను త్వరలో పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా వంగపల్లిలో హ్యామ్ ప్యాకేజీ1 కింద రూ.339.59 కోట్ల వ్యయంతో 109.30 కిలోమీటర్ల మేర 7 రోడ్ల అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తెలంగాణను మిగులు బడ్జెట్‌తో అప్పగిస్తే బీఆర్‌ఎస్ ప్రభుత్వం రూ.8 లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టిందని ఆరోపించారు. తాను ఎంపీగా పోటీ చేసినప్పుడు ఆలేరు ప్రజలు సొంత డబ్బులతో గెలిపించారని, ఎంపీగా ఉన్న సమయంలో వంగపల్లి

..మిగతా 4వ పేజీలో →



## ఓటరు నమోదు పేరుతో పుస్తెలతాడు అపహరణ

**దశ, బీబీనగర్ :** కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (SIR) పేరును ఆసరాగా చేసుకుని గుర్తుతెలియని దుండగులు ఓ మహిళను మోసం చేసి సుమారు మూడు తులాల బంగారు పుస్తెలతాడును అపహరించిన ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ పట్టణంలో ఆదివారం చోటుచేసుకుంది. బాధితుల వివరాల ప్రకారం.. బీబీనగర్‌కు చెందిన కుక్కుదోవు అండాలు వద్దకు ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు వ్యక్తులు ప్రభుత్వ SIR అప్లికేషన్ కోసం ఫొటో తీయాల్సి ఉందని చెప్పారు. ఫొటోలో ఇబ్బంది కలగకుండా ఉండేందుకు మెడలో ఉన్న పుస్తెలతాడును తీసి భర్తకు ఇవ్వాలని సూచించారు. వారి మాటలు నమ్మిన మహిళ పుస్తెలతాడును తీసి తన భర్త చేతికి ఇచ్చింది. అనంతరం మహిళను ఫొటో తీసిన దుండగులు అప్లికేషన్ ప్రక్రియను సమీపంలోని ఆలయం వద్ద ఉన్న అధికారుల వద్ద పూర్తి చేయాలని చెప్పి ఆమెను అక్కడి నుంచి కొంతదూరం తీసుకెళ్లారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకున్న మరో దుండగుడు మహిళ భర్త వద్దకు వెళ్లి అతని చేతిలో ఉన్న బంగారు పుస్తెలతాడును తీసుకుని ద్విచక్ర వాహనంపై పరారయ్యాడు. విషయం తెలుసుకున్న బాధితులు వెంటనే పోలీసులను ఆశ్రయించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ దృశ్యాలను పరిశీలిస్తూ నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ప్రభుత్వ అధికారులు ఓటరు నమోదు లేదా SIR ప్రక్రియలో భాగంగా నగలు తీయాలని లేదా వ్యక్తిగత వస్తువులను ఇతరులకు ఇవ్వాలని ఎప్పుడూ సూచించరని, ఇలాంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు.

# ప్రతి ఓటును కాపాడుకోవాలి

### 'సర్' ప్రక్రియపై బీఆర్ఎస్ నేతలతో సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పిలుపు



**దశ, ఎల్బీనగర్ :** ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నివాసంలో ఆదివారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ప్రక్రియపై బీఆర్ఎస్ నాయకులతో కీలక సమీక్షా సమావేశం జరిగింది. సమావేశంలో నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, SIR ప్రక్రియపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి. రామారావు ముందుగానే పార్టీ శ్రేణులకు అవగాహన కల్పించారని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు SIR ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని నాయకులకు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పేరు నమోదు, మార్పులు, చేర్పులు, సవరణలకు అవసరమైన పత్రాలను సకాలంలో సమర్పించాలని సూచించారు. ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే సంబంధిత ఎన్నికల అధికారులను సంప్రదించాలని నాయకులకు దిశానిర్దేశం ప్రతి ఓటును కాపాడుకోవాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పిలుపు దశ, ఎల్బీనగర్ : ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నివాసంలో ఆదివారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ప్రక్రియపై బీఆర్ఎస్ నాయకులతో కీలక సమీక్షా సమావేశం జరిగింది. సమావేశంలో నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, SIR ప్రక్రియపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి. రామారావు ముందుగానే పార్టీ శ్రేణులకు అవగాహన కల్పించారని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు SIR ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని నాయకులకు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పేరు నమోదు, మార్పులు, చేర్పులు, సవరణలకు అవసరమైన పత్రాలను సకాలంలో సమర్పించాలని సూచించారు. ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే సంబంధిత ఎన్నికల

..మిగతా 4వ పేజీలో →



## తిరుమల సాక్షిగా వైకే సిల్వ్ హోమ్ కేర్ డివిజన్‌కు శ్రీకారం

### వ్యవసాయ రంగంలో విజయగాథ..


### ఇప్పుడు గృహ పరిశుభ్రత విభాగంలోకి వైకే లాబొరేటరీస్ ఘన ప్రవేశం

**దశ, తిరుమల /హైద్రాబాద్ :** భారతీయ వ్యవసాయ రంగంలో శాస్త్రీయ పరిశోధనలు, నాణ్యమైన ఉత్పత్తులు, రైతు సంక్షేమానికి అంకితభావంతో ప్రత్యేక గుర్తింపు పొందిన వై కే లాబొరేటరీస్ మరో కీలక మైలురాయిని అధిరోహించింది. గృహ పరిశుభ్రత రంగంలో

..మిగతా 4వ పేజీలో →

## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో గంజాయి స్మగ్లింగ్..

### ఈగల్ ఫోర్స్ మెగా ఆపరేషన్‌లో ముగ్గురు అరెస్ట్




**దశ, హైదరాబాద్:** హైదరాబాద్‌లో ఈగల్ ఫోర్స్ అధికారులు ఆదివారం నిర్వహించిన మెగా ఆపరేషన్‌లో భారీ గంజాయి స్మగ్లింగ్ రాకెట్‌ను ఛేదించారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును ఉపయోగించి ఒడిశా నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముఠాను పట్టుకున్నారు. అధికారుల వివరాల ప్రకారం.. బస్సు డ్రైవర్, కండక్టర్, హెల్పర్ కుమ్మక్కై కమీషన్ కోసం గంజాయి రవాణాకు

..మిగతా 4వ పేజీలో →

## భగ్గుమంటున్న చికెన్, గుడ్ల ధరలు

### రెండు వారాల్లో కిలో చికెన్‌పై రూ.110 పెరుగుదల.. గుడ్డు రూ.8.50కు చేరిక





**దశ, హైదరాబాద్:** తెలుగు రాష్ట్రాల్లో చికెన్, కోడిగుడ్ల ధరలు సామాన్యులకు భారంగా మారాయి. కేవలం రెండు వారాల వ్యవధిలోనే చికెన్ ధరలు భారీగా పెరగడంతో మాంసాహార ప్రియులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో చికెన్ ధర రూ.340కు చేరుకోగా, ఒక్కో కోడిగుడ్డు ధర రూ.8.50 పలుకుతోంది. రెండు వారాల క్రితం రూ.250గా ఉన్న చికెన్ ధర

..మిగతా 4వ పేజీలో →

### యాదగిరిగుట్టలో భక్తుల రద్దీ..

# ధర్మ దర్శనానికి మూడు గంటల నిరీక్షణ



**దశ, యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వరుస సెలవులు, ఆదివారం కావడంతో తెలంగాణతో పాటు పలు రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీ కారణంగా ధర్మ దర్శనానికి సుమారు మూడు గంటల సమయం పడుతోందని ఆలయానికి వచ్చిన భక్తులు తెలిపారు. ఆలయంలో నిత్యపూజలు, ఆర్జిత సేవలు యథావిధిగా కొనసాగగా, స్వామివారి కల్యాణోత్సవంలో కూడా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కొండపైకి వాహనాల రద్దీ పెరగడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు కొండ కిందనే వాహనాలను నిలిపివేసి, అక్కడి నుంచి భక్తులను పైకి పంపే ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

# తిరుమల సాక్షిగా వైకే సిల్వ్ హోమ్ కేర్ డివిజన్‌కు శ్రీకారం

**మొదటి పేజీ తరువాయి**

నూతన అధ్యాయానికి నాంది పలుకుతూ సంస్థ ప్రారంభించిన వైకే సిల్వ్ హోమ్ కేర్ డివిజన్ క్యాటలాగ్‌ను తిరుమల పుణ్యక్షేత్రంలో సంస్థ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ ఎల్. వెంకట రమణ రాయుడు ఘనంగా ఆవిష్కరించారు. రైతుల అవసరాలను అర్థం చేసుకుంటూ పంటల సంరక్షణ, మొక్కల పోషణ, బయోస్టిమ్యులెంట్స్, బొటానికల్ టెక్నాలజీల్లో వినూత్న పరిశోధనలతో దేశవ్యాప్తంగా విశ్వసనీయ బ్రాండ్‌గా ఎదిగిన వై కే లాబొరేటరీస్ .. ఇప్పుడు అదే నాణ్యత, అదే శాస్త్రీయ ప్రమాణాలు, అదే పరిశోధనా దృక్పథాన్ని గృహ పరిశుభ్రత రంగానికి విస్తరించింది. వైకే సిల్వ్ హోమ్ కేర్ డివిజన్ కింద అత్యాధునిక ప్రమాణాలతో తయారైన ఫ్లోర్ క్లీనర్లు, డిష్‌వాష్ లిక్విడ్లు, టాయిలెట్ క్లీనర్లు, లాండ్రీ కేర్ ఉత్పత్తులు, ప్రీమియం డియోడరైజర్లు మార్కెట్లోకి అందుబాటులోకి తీసుకువస్తోంది. గృహాలతో పాటు హోటళ్లు, రెస్టారెంట్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, వాణిజ్య సంస్థల పరిశుభ్రత అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ఉత్పత్తులను ప్రత్యేకంగా అభివృద్ధి చేసినట్లు సంస్థ వెల్లడించింది. ఈ విభాగంలో ప్రత్యేక ఆకర్షణగా సిల్వర్ షీల్డ్ DeodorX చికెన్ & మటన్‌ను పరిచయం చేసింది. చికెన్, మటన్ షాపులు, కిచెన్లు, ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రాల్లో ఏర్పడే దుర్వాసనను సమర్థవంతంగా తగ్గించి పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నెలకొల్పేలా ఈ ప్రత్యేక డియోడరైజర్‌ను రూపొందించినట్లు సంస్థ తెలిపింది. ఆహార వ్యాపార రంగంలో పరిశుభ్రత ప్రమాణాలను మరింత మెరుగుపర్చే లక్ష్యంతో ఈ ఉత్పత్తిని రూపొందించామని పేర్కొంది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ ఎల్. వెంకట రమణ రాయుడు మాట్లాడుతూ, "వ్యవసాయ రంగంలో సాధించిన విశ్వాసాన్ని ఇప్పుడు ప్రతి ఇంటికి, ప్రతి వ్యాపార సంస్థకు తీసుకెళ్లడమే మా లక్ష్యం. పరిశోధన, నాణ్యత, వినూత్నత అనే మూడు సూత్రాల ఆధారంగా భారతీయ కుటుంబాలు, హాస్పిటాలిటీ, ఫుడ్ ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా ప్రపంచ స్థాయి హోమ్ కేర్ ఉత్పత్తులను అందించేందుకు కట్టుబడి ఉన్నాం" అని తెలిపారు. వ్యవసాయం నుంచి గృహ పరిశుభ్రత వరకు... 'నాణ్యతే మా గుర్తింపు' అనే నినాదంతో వై కే లాబొరేటరీస్ ప్రారంభించిన వైకే సిల్వ్ హోమ్ కేర్ డివిజన్ దేశీయ హోమ్ కేర్ మార్కెట్‌లో కొత్త ప్రమాణాలను నెలకొల్పనుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## నూతన కళాకారులకు వేదికగా

# ఆరా ఎంటర్‌టైన్‌మెంట్

**'నర్సింగ్ అన్న' విజయంతో ఔత్సాహికులకు అవకాశాలు.. కంచర్ల సత్యనారాయణ రెడ్డి సేవలకు ప్రశంసలు**










దశ, హైదరాబాద్: నూతన కళాకారులు, ఔత్సాహిక నటీనటులకు అవకాశాలు కల్పిస్తూ సామాజిక బాధ్యతతో కూడిన వినోద కార్యక్రమాలను రూపొందిస్తున్న ఆరా ఎంటర్‌టైన్‌మెంట్ ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంటోంది. ముఖ్యంగా సంస్థ రూపొందించిన 'నర్సింగ్ అన్న' పాత్ర సామాజిక అంశాలను వినోదాత్మకంగా ప్రజలకు చేరవేస్తూ విశేష ఆదరణ పొందుతోంది. ఆరా ఎంటర్‌టైన్‌మెంట్ వ్యవస్థాపకుడు కంచర్ల సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో యువ ప్రతిభను ప్రోత్సహిస్తూ, సినీ మరియు డిజిటల్ రంగంలో తమ ప్రతిభను నిరూపించుకోవాలనుకునే నూతన కళాకారులకు అవకాశాలు కల్పిస్తున్నారు. నటనపై ఆసక్తి ఉన్న యువతకు సరైన వేదికను అందించడంతో పాటు, వారి ప్రతిభను వెలికితీసే కార్యక్రమాలను సంస్థ చేపడుతోంది. 'నర్సింగ్ అన్న' పాత్ర ద్వారా సమాజంలో జరుగుతున్న సమస్యలను హాస్యంతో పాటు సందేశాత్మకంగా ప్రజలకు చేరవేయడం, యువతలో సామాజిక చైతన్యాన్ని పెంపొందించడం, ప్రజల జీవితాలకు దగ్గరైన కథాంశాలను ఎంపిక చేయడం వంటి అంశాలు ఈ కార్యక్రమానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయి. వినోదాన్ని సామాజిక బాధ్యతతో మేళవిస్తూ రూపొందిస్తున్న కార్యక్రమాలకు ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని, భవిష్యత్తులో మరిన్ని వినూత్న ప్రాజెక్టులతో పాటు నూతన కళాకారులు, ఔత్సాహికులకు మరిన్ని అవకాశాలు కల్పించేందుకు కృషి కొనసాగుతుందని సంస్థ వ్యవస్థాపకుడు కంచర్ల సత్యనారాయణ రెడ్డి తెలిపారు. ప్రతిభకు ప్రాధాన్యతనిస్తూ కొత్త ముఖాలను ప్రోత్సహిస్తున్న ఆరా ఎంటర్‌టైన్‌మెంట్, తెలుగు డిజిటల్ వినోద రంగంలో యువతకు ఆశాకిరణంగా నిలుస్తోందని పలువురు సినీ, సాంస్కృతిక వర్గాల ప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు.




# సిసలైన ఛాంపియన్స్.. హైదరాబాద్‌దే టీజీ20 తొలి ట్రోఫీ

**ఫైనల్లో ఖమ్మంపై ఘనవిజయం.. మెరిసిన యశ్వీర్, అభిరథ్, వైష్ణవ్**

**కప్పు సాధించిన ఆనందంలో హైదరాబాద్ ఈ-ఛాంపియన్స్ జట్టు**




హైదరాబాద్: టోర్నీ ఆరంభం నుంచీ ఆధిపత్యం ప్రదర్శించిన హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ టీజీ20 తొలి కప్పును కైవసం చేసుకుంది. ఆదివారం 158 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఈ ఛాంపియన్స్ 6 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. అభిరథ్‌రెడ్డి (48; 30 బంతుల్లో 6×4, 1×6), వైష్ణవ్ రెడ్డి (41 నాటౌట్; 28 బంతుల్లో 1×4, 3×6), షణ్ముఖ అశ్విన్ (36; 21 బంతుల్లో 3×4, 2×6) చెలరేగడంతో 17.3 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. మొదట యశ్వీర్ గౌడ్ (3/17), దేవ్ మెహతా (2/25), అజయ్‌దేవ్ గౌడ్ (2/36) విజృంభించడంతో ఖమ్మం ఏసెస్ 8 వికెట్లకు 157 పరుగులలే చేయగలిగింది. మికిల్ జైస్వాల్ (65; 39 బంతుల్లో 4×4, 4×6) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. హిమతేజ (31) పర్వాలేదనిపించాడు. ట్రోఫీతో రామోజీ గ్రూప్ సంస్థల సీఎండీ సీహెచ్ కిరణ్, మార్గదర్శి ఎండీ సీహెచ్ శైలజాకిరణ్, ఉషోదయ ఎంటర్‌ప్రైజెస్ డైరెక్టర్ సాంబశివరావు, ఈటీవీ భారత్ డైరెక్టర్ బృహతి, ఈటీవీ డైరెక్టర్ సుజయ్, రామోజీ టూరిజం గేట్‌వే డైరెక్టర్ కీర్తి సోహన, దివిజ ఒత్తిడిని అధిగమించి: ఛేదనలో హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ ఆరంభ ఓవర్లలో ఒత్తిడి ఎదుర్కొంది. ఫామ్‌లో ఉన్న సాయివికాస్ రెడ్డి (4) నిరాశపరచగా.. సహేంద్ర షార్ట్ థర్డ్‌లో క్యాచ్ పట్టుంటే షణ్ముఖ కూడా వెనుదిరిగే వాడే. ఆ జీవనదానాన్ని సద్వినియోగపరుచుకుంటూ అతడు దూకుడుగా ఆడాడు. ఆరో ఓవర్లో ఫోర్, సిక్స్ బాదాడు షణ్ముఖ. మరోవైపు అద్భుత ఫామ్‌ను కొనసాగిస్తూ అభిరథ్ మరోసారి కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ప్రతి బంతిని బౌండరీ తరలించాలని కాకుండా లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకుని బ్యాటింగ్ చేశాడు. పవర్ ప్లే ముగిసేసరికి ఈ ఛాంపియన్స్ 56/1తో మెరుగైన స్థితిలో నిలిచింది. భారీ షాట్‌కు ప్రయత్నించిన అశ్విన్ లాంగాఫ్‌లో చిక్కాడు. తర్వాత వేద్ రెడ్డి కట్టుదిట్టంగా బంతులేస్తూ ఈ ఛాంపియన్స్ బ్యాటర్లను ఇబ్బంది పెట్టాడు. 10 ఓవర్లకు హైదరాబాద్ స్కోరు 81/2. 12వ ఓవర్లో ఫోర్, సిక్స్ బాదిన అభి.. అయిదో బంతికి ఔటయ్యాడు. కాసేపటికే యశ్వీర్ (5) కూడా వెనుదిరిగాడు. ఈ దశలో పుంజుకున్న వైష్ణవ్ పెద్ద భారీ సిక్సర్లు బాది లక్ష్యాన్ని కరిగించేశాడు. ప్రణవ్ వర్మ (19 నాటౌట్) తోడుగా జట్టును విజయతీరాలకు చేర్చాడు. విజృంభించిన యశ్వీర్, దేవ్: మొదట టాస్ గెలిచిన అభిరథ్‌రెడ్డి ఫీల్డింగ్ ఎంచుకోగా.. హైదరాబాద్ బౌలర్లు గొప్పగా బౌలింగ్ చేసి కెప్టెన్ నిర్ణయానికి న్యాయం చేశారు. ముఖ్యంగా స్పిన్నర్ యశ్వీర్ గౌడ్, పేసర్ దేవ్ మెహతా ఎంతో పొదుపుగా బౌలింగ్ చేయడమే కాక కీలక వికెట్లతో అదరగొట్టారు. అజయ్‌దేవ్ రెండో ఓవర్లోనే పరాస్ రాజ్ (3)ను ఔట్ చేసి వికెట్ల పతనం ప్రారంభించాడు. దేవ్ మెహతా ఒకే ఓవర్లో సాయికృష్ణా రెడ్డి (4), ప్రతీక్ రెడ్డి (15)లను పెవిలియన్ చేర్చి ఖమ్మం టాప్ ఆర్డర్ నడ్డి విరిచాడు. పవర్ ప్లే ముగిసేసరికి ఏసెస్ 33/3తో ఇబ్బందుల్లో పడింది. ఈ దశలో మికిల్, హిమతేజ నిలవడంతో 10 ఓవర్లకు ఖమ్మం 60/3తో కోలుకుంది. ఈ దశలో ఈ ఛాంపియన్స్ బౌలింగ్ పట్టు సడలింది. షణ్ముఖ వేసిన 11వ ఓవర్లో మికిల్, హిమతేజ చెరో సిక్స్ బాది ఇన్నింగ్స్‌కు ఊపు తెచ్చారు.

# ప్రజల శాపంతో ఫాంహౌస్‌కే కేసీఆర్

**మొదటి పేజీ తరువాయి**

అండర్‌పాస్ మంజూరు చేయించానని గుర్తు చేశారు. పాలసంఘం చైర్మన్‌గా ఉన్నప్పటి నుంచి ఎమ్మెల్యేగా అయిన తర్వాత కూడా బీర్ల ఐలయ్య అదే నిరాడంబరతతో పనిచేస్తున్నారని మంత్రి ప్రశంసించారు. ఆయనను మరోసారి గెలిపిస్తే మంత్రిని చేసే బాధ్యత తమదేనని అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని, ఆలస్యమైనా ప్రతి హామీని నెరవేరుస్తామని స్పష్టం చేశారు. పదవుల కోసం నాయకులు విభేదాలు సృష్టించుకోవద్దని సూచించారు. ఆలేరు, భువనగిరి ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో నల్గొండలో అత్యాధునిక సౌకర్యాలతో ఎయిర్ కండీషన్డ్ పాఠశాలను నిర్మించామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

# ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో గంజాయి స్మగ్లింగ్..

**మొదటి పేజీ తరువాయి**

పాల్పడినట్లు విచారణలో తేలింది. ఒడిశాలో లోడ్ చేసిన 41 కిలోల గంజాయిని హైదరాబాద్‌కు తీసుకొచ్చిన సమయంలో ఈగల్ ఫోర్స్ అధికారులు మెరుపు దాడి చేసి పట్టుకున్నారు. ఈ ఆపరేషన్‌లో రూ.20.5 లక్షల విలువైన 41 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి రవాణాకు ఉపయోగించిన బాబా భోలానాథ్ ట్రావెల్స్ బస్సును సీజ్ చేయడంతో పాటు నిందితుల వద్ద నుంచి నాలుగు మొబైల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో డ్రైవర్, కండక్టర్, హెల్పర్‌ను అరెస్ట్ చేసిన అధికారులు, హైదరాబాద్‌లో గంజాయి స్వీకరించాల్సిన వ్యక్తితో పాటు మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిపారు. వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ప్రైవేట్ ట్రావెల్స్ వాహనాలను డ్రగ్స్ మాఫియా అక్రమ రవాణాకు వినియోగిస్తున్న నేపథ్యంలో ఇటువంటి కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నట్లు ఈగల్ ఫోర్స్ అధికారులు వెల్లడించారు.

# ప్రతి ఓటును కాపాడుకోవాలి

**మొదటి పేజీ తరువాయి**

అధికారులను సంప్రదించాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అమూల్యమైన హక్కు అని పేర్కొన్న ఎమ్మెల్యే, ప్రతి ఓటరు తమ వివరాలను తప్పనిసరిగా పరిశీలించి అవసరమైన సవరణలు చేయించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ప్రతి ఓటును కాపాడుకోవడం కోసం పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. చేశారు. ప్రతి ఓటును కాపాడుకోవాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పిలుపు దశ, ఎల్బీనగర్ : ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నివాసంలో ఆదివారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ప్రక్రియపై బీఆర్ఎస్ నాయకులతో కీలక సమీక్షా సమావేశం జరిగింది. సమావేశంలో నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, SIR ప్రక్రియపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి. రామారావు ముందుగానే పార్టీ శ్రేణులకు అవగాహన కల్పించారని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు SIR ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని నాయకులకు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పేరు నమోదు, మార్పులు, చేర్పులు, సవరణలకు అవసరమైన పత్రాలను సకాలంలో సమర్పించాలని సూచించారు. ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే సంబంధిత ఎన్నికల అధికారులను సంప్రదించాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అమూల్యమైన హక్కు అని పేర్కొన్న ఎమ్మెల్యే, ప్రతి ఓటరు తమ వివరాలను తప్పనిసరిగా పరిశీలించి అవసరమైన సవరణలు చేయించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ప్రతి ఓటును కాపాడుకోవడం కోసం పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అమూల్యమైన హక్కు అని పేర్కొన్న ఎమ్మెల్యే, ప్రతి ఓటరు తమ వివరాలను తప్పనిసరిగా పరిశీలించి అవసరమైన సవరణలు చేయించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ప్రతి ఓటును కాపాడుకోవడం కోసం పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

# భగ్గుమంటున్న చికెన్, గుడ్ల ధరలు

**మొదటి పేజీ తరువాయి**

ఏకంగా రూ.110 పెరిగి రూ.340కు చేరింది. ఆదివారం కావడంతో చికెన్ కొనుగోలు చేసేందుకు వినియోగదారులు పెద్ద సంఖ్యలో దుకాణాలకు చేరుకున్నప్పటికీ, పెరిగిన ధరలు వారిని వెనక్కి తగ్గిస్తున్నాయి. హోటళ్లు, గృహ అవసరాల కోసం చికెన్ కొనుగోలు చేసే వారు ధరలు చూసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారుల కథనం ప్రకారం, మార్కెట్‌లో డిమాండ్‌కు తగ్గట్టుగా సరఫరా లేకపోవడం, ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన అధిక ఉష్ణోగ్రతల కారణంగా కోళ్ల ఉత్పత్తి తగ్గడం, ఫారాల్లో దాణా ఖర్చులు పెరగడం వల్లే చికెన్ ధరలు అమాంతం పెరిగాయి. మరో నెల నుంచి నెలన్నర వరకు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని వారు అంచనా వేస్తున్నారు. చికెన్‌తో పాటు కోడిగుడ్ల ధరలు కూడా భారీగా పెరిగాయి. వారం క్రితం రూ.6 నుంచి రూ.7 వరకు ఉన్న ఒక్కో గుడ్డు ధర ప్రస్తుతం రూ.8.50కు చేరగా, రిటైల్ మార్కెట్‌లో డజను గుడ్ల ధర సుమారు రూ.90 పలుకుతోంది. పెరిగిన చికెన్, గుడ్ల ధరల ప్రభావం హోటళ్లు, మెస్‌లపై కూడా పడుతోంది. ముడి సరుకుల ధరల పెరుగుదలతో పాటు చికెన్, గుడ్ల ధరలు అధికం కావడంతో భోజనం, బిర్యానీ, చికెన్ కర్రీ ధరలను పెంచాల్సిన పరిస్థితి ఏర్పడిందని హోటల్ యజమానులు చెబుతున్నారు. దీంతో చికెన్ ఆధారిత వంటకాల ఆర్డర్లు గణనీయంగా తగ్గినట్లు వెల్లడిస్తున్నారు. అటు కూరగాయల ధరలు కూడా అధికంగానే కొనసాగుతుండటంతో నిత్యావసర ఆహార ఖర్చులు పెరిగి మధ్యతరగతి, సామాన్య కుటుంబాలపై అదనపు భారం పడుతోంది.

# ఆ పాట పాడాక జానకమ్మ వెక్కి వెక్కి ఏడ్చారు!

తొలి తెలుగు పాటని పాడించిన పెండ్యాల నాగేశ్వరరావుతో మొదలు పెడితే... సుసర్ల దక్షిణామూర్తి, రమేశ్‌నాయుడు, సాలూరి, చక్రవర్తి, ఇళయరాజా, రాజ్ కోటి, ఎ.ఆర్. రెహమాన్... ఇలా ఎంతోమంది సంగీత దర్శకులతో కలిసి ప్రయాణం చేశారు ఎస్. జానకి. వీళ్లలో ఎవరి పేరు పక్కన... ఎస్.జానకి పేరుని చేర్చినా గొప్ప కలయిక అనాల్సిందే! అలాంటి పాటలు ఆలపించారు మరీ! సుదీర్ఘమైన సినీ ప్రయాణంలో పలు తరాల సంగీత దర్శకులు, గాయకులు, దర్శకనిర్మాతలతో కలిసి ప్రయాణం చేశారు. సాలూరి రాజేశ్వరరావు సంగీతంలో గుర్తుండిపోయే పాటలు పాడిన జానకి... ఆ తర్వాత ఆయన తనయుడు కోటి సంగీత దర్శకత్వంలోనూ పాడారు. రాజ్ కోటి కలయికలో వచ్చిన ఎన్నో సూపర్‌హిట్ గీతాల వెనక జానకి ఉన్నారు. చక్రవర్తి దగ్గర శిష్యరికం చేసినప్పట్నుంచే జానకమ్మతో అనుబంధం ఉందంటూ ఆమెతో ప్రయాణాన్ని 'ఈనాడు సినిమా'తో గుర్తు చేసుకున్నారు కోటి.

Printed, Published and Owned by B.KALPANA and Printed at Kalpana Publications , Flat No.101,Sri Heights Apartment,Shilpi Colony,Pasumamula Road,Pedda Amberpet,Rangareddy,Telangana-501505, and Published at Flat No.101,Sri Heights Apartment,Shilpi Colony,Pasumamula Road,Pedda Amberpet,Rangareddy,Telangana-501505. Editor: B.KALPANA. PRGI.No.TGTEL/25/A4195. Cell 9848288850, namasteshekar@gmail.com